# పేతురు మొదటి పత్రిక యొక్క విషయము

## The Body of Peter's First Letter

### ఉపోద్ఘాతము

ఇది మొదటి పాఠము యొక్క కొనసాగింపు. ఈ పాఠములో విషయము యొక్క సారాంశమును పరిశీలిస్తాము మరియు పేతురు మొదటి పత్రిక ముగింపునకు వస్తాము. మొదటి పాఠము ప్రకారము, పత్రిక వ్రాయుట కొరకైన అతని స్పష్టమైన ఉద్దేశమును మనస్సు నందుంచుకొనెదము. పత్రిక ద్వారా పేతురు యొక్క ఆలోచనను అనుసరించుట మనగురి. పత్రిక వ్రాయుటకు అతడు వ్యక్తపరిచిన ఉద్దేశమును ఆధారము చేసికొని ప్రతి ఆలోచనను మనము వ్యాఖ్యానించుదము. ఈ విధముగా మొదటి శతాబ్దములో క్రైస్తవులకు అతడేమి చెప్పవలెననుకొనినాడో దానిని మనము నెర్చు కొనెదము. ప్రతి ఆలోచన మొదట పత్రిక యొక్క ప్రధాన ఉద్దేశమును ఎలా సంబంధించి ఉన్నదో మరియు తరువాత పత్రికలోని ప్రత్యేక భాగము యొక్క సందర్భములో, అర్థము చేసికొనవలసియున్నది. మనము ప్రతిసారి అడిగే ప్రశ్న; పత్రిక యొక్క ఉద్దేశములు నెరవేర్చుటకు ఈ ఆలోచన ఎలా పనిజేస్తుంది? పత్రికలు చదువు తున్నప్పుడు మనము రచయిత శైలిననుసరించి ఆలోచన నుండి ఆలోచనకు సాగు తాము. పరిచ్ఛేదములు (paragraphs) మానవ జ్ఞానము ద్వారా బైబిలు వ్రాత ప్రతుల యొక్క తర్జుమాలపై అగత్యముగా ఏర్పాటుచేయబడినవి. వారి పరిచ్ఛేదపు పని సహాయకరమే అయినప్పటికిని, ఆలోచన ఎక్కడ ప్రారంభమయి ఎక్కడ ముగు స్తుందో మనము సొంతగా నిర్ణయించుకొనవలసిన అవసరం ఉన్నది.

ఈ పాఠము కేవలము "పరిచయము పొందుటకు" లేక పేతురు ఆలోచనల కదలిక యొక్క దృశ్యమును చూచుటకొరకవుటవలన, వివరణాత్మక పఠనమును మనము తరువాత ఆలోచన చేద్దాము. ఈ విషయము నొద్ద, అతడు పత్రికలు ఎందుకు వ్రాశాడో అర్థము చేసికొనుట మరియు చారిత్రక పరిస్థితులకు సంబంధించి అతడు ఏమి చెప్పాడు అను దానిపై సాధారణ ఉద్దేశము కలిగియుండుట మన గురి. ఒక పత్రిక చదువుటకు వ్యాఖ్యాన పద్ధతిననుసరించుటలో ఇది చారిత్రక విశ్లేషణ అని పిలువబడుతుంది. గ్రహీతలకు ఇంతకముందే ఏమి బోధింపబడినదో దానిని గూర్చి వారి మనస్సులను రేపుట కొరకు పేతురు వ్రాశాడు. వారిపై పడుతున్న అబద్ధ బోధకులు, దుర్నీతి మరియు దురాశాపరులైన వ్యాపారం చేయు ప్రజలు, మరియు నాస్తిక అప హాసకులు అనువారి కొరకు వారిని సిద్ధపరచటమే పత్రిక యొక్క గురి. దయచేసి 2 పేతురు 2, 3 అధ్యాయములు చదవండి.

మనము మనస్సులో ఉంచుకోవలసిన మరియొక బైబిలు వ్యాఖ్యాన సూత్రము కలదు. గ్రహీతలకు ఏమి తెలుసో దానిని మనము ఎరిగియుండవలెను. పేతురు తిరిగి వారికి బోధించాల నుకొనిన అంశములను వారికి జ్ఞాపకము చేయుట కొరకు వ్రాయలేదు. ఈ అంశములను గూర్చి వారికి తెలుసు మరియు ఎక్కువ భాగము వారు వాటియందు "స్థిరముగా స్థాపింపబడి" యున్నారు (2 పేతురు 1:12). మనము చదువుచున్న ఒక ప్రత్యేక భాగమునందలి అంశమును మనమర్థము చేసికొనకపోయి నట్లయితే, ఇతర లేఖనములనుండి దానిని మనమెలా అర్థము చేసికొనగలమో తెలిసికొనవసిన అవసరమున్నది. లేనట్లయితే, గ్రంథకర్త వారికేమి చెప్పుచున్నాడో దానిని మనము పూర్తిగా అర్థము చేసికొనలేము. వాస్తవానికి మనము తప్పుగా అర్థము చేసికొంటాము. అసలు గ్రహీతలకు ఏమి చెప్పబడినదో మనమర్థము చేసికొనవలెను. ఈ విధముగా లేఖనము యొక్క అర్థమును మనము నిశ్చయించగలము.

### పాఠము

1 పేతురు 1:3-5: తీర్పు దినమునకు అవతల సూచించుటకు ఏర్పరచబడిన ఆలోచనలతో నడిపించుట ద్వారా అబద్ధబోధకులను, అపహాసకులను జయించుటకు సంఘములను బలపరచు పని పేతురు ప్రారంభించినాడు. వారి శీలమును బలపరచుట కొరకు వారి సామర్థ్యములన్ని కలసి ఒకే గురి యొద్దకు రావలసిన అవసరము గ్రహీతలకు ఉన్నట్లు అతడు ఆలోచిస్తూ ఉండి ఉండవచ్చును. తీర్పుదినము తరువాత దృశ్యము కంటె తక్కువైనదేది, వారి సామర్థ్యములను ఏకముగా చేయుటకు మరియు బలమైన శీలమును కొనసాగించుటకు వారి భవిష్యత్తునకు చాలినది కాదు. క్రైస్తవుల యొక్క అంతిమ నిరీక్షణ, దేవుని రాజ్యములో మన స్వాస్థ్యము మరియు మన నిత్య జీవము (యాకోబు 1:12; 2:5). క్రైస్తవుల అంతిమ నిరీక్షణపై వారి "సంపూర్ణ ఆలోచన" కొరకు పేతురు వెంటనే ఒక పద్ధతిని ప్రారంభించినాడు (2 పేతురు 3:2). "మెప్పును మహిమయు ఘనతయు" కొరకైన వారి సహజఅవసరతలను గ్రహీతల స్వాస్థ్యము తృప్తిపరచవచ్చును (2 పేతురు 1:7). విశ్వాసులైన క్రైస్తవుల యొక్క స్వాస్థ్యమును గూర్చి మరింత వివరణాత్మక పఠనము కొరకు, దయచేసి "దేవుని రాజ్యము" అను నా పుస్తకములో 6వ భాగము, 6,7 పాఠములను చూడండి. దీనిని నా వెబ్‌సైట్‌లో కూడ చూడవచ్చును, www.kingdomofchrist.info భౌతిక మరణము మరియు పునరుత్థానము తరువాత, తీర్పుదినమున బహుమతి ప్రధానము, సహజఅవసరతల తృప్తి కొరకైన వ్యక్తిగత గురికి దృఢమైన శీలమును పుట్టించు ఐక్యశక్తిగా పరిజేస్తుంది.

**1: 6-9:** పైన చెప్పబడినది ఈ పత్రికలోని తరువాత ఆలోచనను పరిచయం చేసినది. గ్రహీతల స్వాస్థ్యము పరలోకములో ఉన్నది కాని వారు విశ్వాసము ద్వారా భూమిపై జీవిస్తున్నారు. వారు ప్రస్తుతం దేవుని శక్తి ద్వారా వారి విరోధుల నుండి కాపాడబడు తున్నారు; అయినప్పటికి, కవచము

లేక రక్షణ అనునది వారి విశ్వాసముపై ఆధారపడి ఉంటుంది. ఈ ఆలోచన, యాకోబు తన పత్రికనందలి మొదటి రెండు అధ్యాయములలో నివేదించిన దానితో సరిపడియున్నది. "ఆత్మల రక్షణ"నకు సంబంధించి "సంపూర్ణ విశ్వాసము" యొక్క విలువను అతడు బోధించినాడు. యాకోబు 2:22; 1 పేతురు 2:9 చూడండి. "క్రైస్తవులుగా శ్రమపడుట," లేక "విశ్వాస పరీక్ష" యొక్క విలువను వారి పత్రికలలో గుర్తు చేయుటకు పేతురు యాకోబుతో జతగూడినాడు (1 పేతురు 4:12-19).

**1:10-12:** గత ప్రవక్తలనందున్న క్రీస్తు ఆత్మ "**క్రీస్తు విషయమైన శ్రమలను** గూర్చియు, వాటి తరువాత కలుగబోవు **మహిమలను** గూర్చియు" సాక్షమిచ్చియున్నాడు. పరిశుద్ధాత్మ పరిశుద్ధపరచు పనియందు క్రైస్తవుల ముఖ్యసవాలు, "బాధను, ఓదార్పును పొందుటకు" నిశ్చయించుకొనుట. ఈ జీవనియ మమును యేసు ప్రభువు వివరించి నాడు (2 కొరింథీ. 1:3-7). నేర్చుకొనుటకు యేసు మాదిరిని చూపించినాడు.

**1:13-16:** కాబట్టి, అనగా, పైన చెప్పిన వాటి వెలుగులో; 2 పేతురు 3:1, 2లో తన పత్రికల యొక్క ఉద్దేశము కొరకు పేతురు తన ప్రకటనను నిలుపుచేసినాడు. యేసు రెండవ సారి వచ్చు ప్రయాణముపై వారు దృష్టి నిలుపవలసిన అవసరతను ముద్రిం చుటకు, తిరిగి జన్మింపక ముందు గ్రహీతల యొక్క జీవితములను అతడు వారికి జ్ఞాపకము చేసినాడు.

**1:17-21:** 1 కొరింథీ. 8:6 లో స్థాపింపబడిన ఆత్మీయ వాస్తవ దృశ్యము "దేవుని నుండి యేసు ద్వారా" తో ఒక లేఖన భాగము చదువబడవలెను. తన వంతు నెరవేర్చుటకు యేసు శ్రమపడినాడు, అయితే "మృతులలో నుండి" యేసును లేపు శక్తి దేవుని చేతిలో ఉన్నది. క్రైస్తవుల విశ్వాసము నిరీక్షణ దేవునియందున్నవి.

**1:22-25:** దేవుడు ప్రపంచమును మానవజాతిని సృష్టింపకమునుపు తన కుమారత్వ ప్రణాళికను ముందుగా నిర్ణయించెను. దేవుని సర్వజ్ఞాన లక్షణము, సాతాను క్రియలను గూర్చి భవిష్యద్ జ్ఞానముతో ఆయనను సిద్ధముచేసెను. దైవ/మానవ సంబంధములో సాతాను ప్రతినాయకుని పాత్ర పోషించినాడు; కాబట్టి, క్రీస్తు శ్రమలు కూడ ముందుగా నిర్ణయింపబడినవి. ఆత్మీయ వాస్తవికత అవ్వవలసిన ఆయన ముందు నిర్ణయము, ఆయన **చిత్తము** (లూకా 22:42). చిత్తము: మనస్సు, హృదయము, నిర్ణయాలు మరియు ప్రవర్తనల మధ్య పనిచేస్తుంది (1 కొరింథీ. 7:37). దేవుని చిత్తము సృష్టికి ముందే స్పష్టపరచబడినది. దేవుడు ఏది జరుగవలెనని ముందుగా ఎరిగియున్నాడో, విశ్వాసులైన క్రైస్తవుల కొరకు అది **జరుగుటకు** అవసరమైన ప్రవర్తనను యేసు సిద్ధపరచినాడు (ఎఫెసీ. 1:3-14). యేసు దేవుని చిత్తము నెరవేర్చుటకు వచ్చియున్నాడు (యోహాను 4:34). ఆయన భవిష్యద్ ప్రణాళిక కొరకు అవసరమైన కార్యక్రమములను నెరవేర్చుటకు దేవుడు క్రీస్తు ద్వారా శక్తి కలిగియున్నాడు.

దేవుడు తన చిత్తమును చెప్పినాడు మరియు పరలోకము, భూమి యేసుక్రీస్తు ద్వారా భౌతిక వాస్తవములైనవి (కొలొస్స. 1:15-20). శక్తి దేవుని వాక్యము నందున్నది. దేవుని వాక్యము ఆయన చిత్తమునకు పర్యాయపదము. మానవ జాతి విషయములో ఇది ఎల్లప్పుడూ వాస్తవం కాదు. శక్తి యేసునందు లేదు; అయినప్పటికీ, దేవుడు ముందుగా నిర్ణయించిన దానిని నెరవేర్చుటకు ఆయన కలిగియున్న శక్తి దేవుని ద్వారా అప్పుడివ్వబడినది (హెబ్రీ. 1:3). పేతురు క్రైస్తవులు ఆలోచించవలెనని కోరుకొనిన "సంపూర్ణ ఆలోచన" ఇదే. ఈ విషయములు వారికి బోధింపబడినవి, ఎందుకంటె, సాతాను దొంగ అపొస్తలుల ద్వారా ఎదుర్కొనబడినప్పుడు అవి వారికి ఆత్మీయ బంధ మును ఇవ్వగలవు (1 పేతురు 5:8; 2 కొరింథీ. 11:13-15). అపొస్తలుడైన యోహాను, అతని సువార్త మరియు మొదటి పత్రిక ఆత్మీయ ఆలోచన యొక్క ఈ స్థాయిపై ప్రారంభించియున్నాడు. మనము మన బైబిలు చదివినట్లయితే, మనమాలోచించుటకు కొంత కనుగొనగలము. ఆలోచిం చుట నేర్చుకొనుట విడదీయబడలేనివి. నేర్చు కొనుటద్వారా మరియు దేవుడు మనలను "ఎందుకు ఎలా" సృజించినాడను ప్రశ్నకు సంబంధించి మనమేమి నేర్చుకొనియున్నామో దానిగురించి ఆలోచించుట ద్వారా విశ్వాసమువస్తుంది. దేవుని వాక్యమును గూర్చి మనమేమి అర్థము చేసి కొన్నాము, ఏమి నమ్మాము అను దానిని ఆలోచించుటలో క్రైస్తవుల శీలము యొక్క బలము విశ్వాసము ద్వారా ప్రవహిస్తుంది. "మీకు ప్రకటించబడిన సువార్త ఈ వాక్యమే"1 పేతురు 1:24 మొదటి అధ్యాయములోని అతని సంకీర్ణ ఆలోచనలను పేతురు ముగించినాడు.

**2:1-3:** గ్రహీతల ఆలోచనలను మొదటి అధ్యాయములోని శక్తివంతమైన సువార్త అంశములనుండి, "కేవలము మానవునిగా నుండుట" అని తరచుగా సూచించబడిన వాటివైపు త్రిప్పుటకు పేతురు ఉపయోగించిన మాట "యెడల" (2:2). ఇక్కడ చెప్పబడిన జాబితా కొన్నిసార్లు "చిన్న పాపము లుగా" ఆలోచింపబడినవి. అయినప్పటికి, "సమస్తమైన దుష్టత్వమును సమస్తమైన కపటమును, వేషధారణను, అసూయను, సమస్త దూషణ మాటల"నుండి స్వేచ్ఛ కొరకు జీవితకాల ఆత్మీయ ఎదుగుదల అవసరం కావచ్చును. కొలొస్స. 3:5-10 చూడండి. విశ్వాసుల యొక్క "ఆత్మల రక్షణ" కొరకు ఇలాంటి ఎదుగుదలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనప్పుడు, "నిష్కపటమైన సహోదర ప్రేమ" సంభవింపదు (1 పేతురు 1:9, 22). గ్రహీతల ఆత్మీయ స్థితిని గూర్చి పేతురు దానికదే ప్రత్యక్షపరచబడుతుందని అతడు ఊహించియుండవచ్చును; కాబట్టి క్రైస్తవులు తమ సహోదరులపట్ల వారి అనుభూతులను గూర్చి మనలను మనం పరీక్షించుకొనవలసిన అవసరం ఉన్నదని ఇది సూచిస్తుంది.

**2: 4-10:** దేవుని కొరకు యేసు కట్టుచున్న సంఘము భూమిపై వాస్తవమైన దేవుని ఆలయము (మత్తయి 16:15-19; ఎఫెసీ. 2:19-22). "నేర్పరియైన శిల్పకారునివలె పునాది వేసితిని" 1 కొరింథీ.

3:10 అని పౌలు చెప్పినప్పుడు, అతడు ఏమి అనుకున్నడో దానికి ఈ లేఖన భాగము ముఖ్య భాగము. క్రీస్తు శరీరముగా పని చేయు సభ్యులున్న సంఘములలో "మానవ జ్ఞానము"నకు తావులేదు. యేసు "సియోను రాయి." క్రైస్తవులు "ఈ రాయి ప్రశస్తమైనదని" నమ్మి దేవుని ప్రజలు.

**2:11, 12:** పేతురు సంబోధనా రూపమును గమనింపుము: **"ప్రియులారా, బతిమాలు కొనుచున్నాను"** agapetos అను గ్రీకుమాట నుండి ఒక వేళ ఇది శ్రేష్టమైన అక్షరార్థమైన తర్జుమా కావచ్చును. (ఇది, agapao - ప్రేమించుటకు, అను క్రియ నుండి వచ్చినది). మత్తయి 3:17లో ఇది ప్రియ కుమారుడని తర్జుమా చేయబడినది. బతిమాలుకొనుచున్నాను అనుమాట parakaleo అను గ్రీకుమాట నుండి తర్జుమా చేయబడినది, (para-ప్రక్కకు, kaleo-పిలుచు). ఇది క్రియ నామవాచకమయిన paraklesis, 2 కొరింథీ. 1:3లో "సమస్త ఆదరణను అనుగ్రహించు దేవుడు" అను వాక్యములో కనుగొనబడుతుంది. పరిశుద్ధాత్మ యొక్క వ్యక్తిత్వములో దేవుడు మనలో స్వయముగా నివసిస్తాడు. యేసుక్రీస్తు ప్రధాన యాజకునిగా తన పాత్రలో దేవుని యెదుట క్రైస్తవులకు ఉత్తరవాదిగా ఉంటాడు. 1 యోహాను 2:1లో ఉత్తరవాది అనుమాట parakletos నుండి తర్జుమా చేయబడినది.

ఈ లేఖన భాగము, దేవుని పిల్లలుగా వారి గుర్తింపునకు తగినట్లుగా జీవించుటకు సంఘమునకు పేతురు యొక్క సవాలుగా ఉన్నది. "లోబడుట" అను శీర్షిక క్రింద అనేక దాడులలో వారి పాత్ర యొక్క పరిచయముగా ఇది పనిచేస్తుంది. లోబడుట అనునది క్రైస్తవులకు బలమైన సవాలు. "జీవిత స్వభావము" దురాశల కొరకు తృప్తిని వెదకు చోట, లోకములో జీవిస్తూ ఉండగా మన దురాశలను మనము జయిస్తాము. మనము క్రైస్తవేతర సమాజములో దేవునికి రాయబారులముగా ఉన్న సమయములోనే, క్రైస్తవులు లోకములో అన్యులుగా, పరాయివారుగా జీవిస్తున్నారు (అన్యులకు గ్రీకు మాట ethnos).

"ఆదామునందు, క్రీస్తునందు" భూమిపై వారి మిగిలిన కాలము, వారిని సిద్ధ పరచుట కొరకు గ్రహీతలు "ఆలోచించవలెనని" పేతురు కోరుకొనినది ఇదే. సంఘ ములో వారు ఎదుర్కొను అబద్ధబోధకులను మరియు లోకములో భక్తిహీన ఆలోచనా పరులను దృష్టిలో పెట్టుకొని ఇది చెప్పబడినది.

**1 పేతురు 2:13-4:11:** ఈ సంకీర్ణ భాగముల లేఖన భాగము "ప్రియులారా, బతిమాలు కొనుచున్నాను" అను పదజాలము ద్వారా పరిచయము చేయబడినది. ఈ రెండు పత్రికలు అతడెందుకు వ్రాస్తున్నాడో వారితో చెప్పినప్పుడు, ఇదే వ్యక్తిగత ప్రియమైన శుభములను పేతురు ఉపయోగించినాడు (2 పేతురు 3:1). అతడు సాధారణ గ్రీకు భాషలో వ్రాసిన అసలు మాటల యొక్క పైన చెప్పిన అర్థమునుండి, అతడేమి చెప్పుచున్నాడో దానికి సంబంధించి అతడు వారితో ఉన్నాడని గ్రహీతలు అనుభూతి చెందినట్లు అతడు కోరుకొనినట్లు మనమర్థము చేసికొనవచ్చును. లోబడుటను గూర్చి పేతురు అనేక పాఠములు నేర్చుకొనియున్నాడు. యేసు, పేతురును గలలియ సముద్రముపై బెస్తవాడుగా జీవిస్తున్న కాలములో పిలచిన దగ్గర నుండి ఆయన మేఘములలో కొనిపోబడువరకు పేతురునకు లోబడుటను నేర్పిస్తూఉన్నాడు. తన సొంత బలహీనతలను బట్టి పేతురు అనుభవాలలో శ్రమలు కలిసి ఉన్నవి. సవాలును జయించుటకు, నేర్చుకొనుటకు అతనికి, మనకు కూడ శ్రమలే మార్గము. "మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమను గూర్చి ..."ఆశ్చర్య పడకుడి" 1 పేతురు 4:12 అను ఉద్దేశమును పరిచయము చేయుటకు అతడు "ప్రియులారా," అను మాటను ఉపయోగించినాడు.

ఈ గ్రంథమునందు పేతురు శైలి, మొదట వాడుక జీవితమునకు సాధారణ పరిస్థితిని పరిచయము చేయుట. దృశ్యములలో అతడు ఆలోచన కొరకు ఏర్పాటు చేస్తాడు లోబడవలసిన వాడు క్రైస్తవుడు. ఇది ఇతరులు ఎలా ప్రవర్తిస్తున్నారు అను దానిని గూర్చినది కాదు. యేసు ప్రవర్తనను గమనించుట ద్వారా అతడు నేర్చుకొనిన జీవనియమమును పేతురు తెలియజేసినాడు. మన యాకోబు పతనము నుండి క్రైస్తవుల విశ్వాస పరీక్ష అభ్యాసములుగా ఈ లోబడు అభ్యాసము లను మనము గుర్తించుదము. ఈ అభ్యాసములు, క్రైస్తవులను దేవుని కుమారులుగా అభివృద్ధి పరచుటకు పరిశుద్ధాత్మ పరిశుద్ధపరచు ప్రణాళికయై యున్నవి.

పేతురు ఆలోచ సరళియొక్క సారాంశమును అనుసరించుటకు క్రిందవ్వబడినవి ఒక ప్రయత్నము. "ఎ" విషయము, ఒక భవిష్యద్ దృశ్యము, దానిలో గ్రహీతలు తమ్మును తాము చేర్చుకొనినట్లు ఊహించవలెనని అతడు కోరుకొనుచున్నాడు. "బి" విషయము, వారి ఆత్మీయ అభివృద్ధి కొరకు జీవిత సూత్రములను బయలుపరుస్తుంది. ఇవ్వబడిన పరిస్థితులలో క్రైస్తవులు, వారి సొంత శీలము మరియు వ్యక్తిత్వ అభివృద్ధి కొరకు లోబడుట దేవుని చిత్తము. ఇవ్వబడిన పరిస్థితులలో పేతురు చెప్పినట్లు మనము "ఉప్పు మరియు వెలుగు"గా దేవునిసేవ కూడ చేస్తాము (1 పేతురు 1:12; మత్తయి 5:13-16) .

**2:13-17** ఎ. **ప్రతి కట్టడకును లోబడి యుండుడి.**

బి. అది దేవుని చిత్తము. క్రైస్తవులు ఆయన సేవకులు; కాబట్టి, "అందరిని సన్మానించుడి: సహోదరులను ప్రేమించుడి, దేవునికి భయపడుడి, రాజును సన్మానించుడి." క్రైస్తవ విశ్వాసము: "ఉత్తమమును అను కూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనుటకు" (రోమా 12:2) మన విశ్వాసపరీక్ష మన విశ్వాస మును "సంపూర్ణం" చేస్తుంది (యాకోబు 2:22). అది మనమెవరము అను మన

గుర్తింపు అవుతుంది. మనము మన అనీతిని మెరుగుపరచుకొను క్రియలు చేస్తుండగా, నీతిమంతులముగా లెక్కింపబడుటకు అది మనకు కృపను కూడ ఇస్తుంది; కాబట్టి మనము దేవుని స్నేహితులము (యాకోబు 2:23).

2:18-20. ఎ. పనిచేయు స్థలములలో, మంచివారు, కఠినులు అయిన యజమానులిద్దరికి ఒకే విధముగా లోబడవలెను.

బి. క్రైస్తవ నడకవడిక యొక్క బలహీన అవయవములను బలపరుచుట కొరకు భక్తినందు న్యాయమైన శ్రమ లాభాదాయకము (హెబ్రీ. 12: 7-13).

2:21-25. **యేసు మాదిరిని చూపించినాడు.** "ఇందు కొరకు మీరు పిలువ బడితిరి" అని క్రైస్తవులకు బోధింపబడినది. మనము "తిరిగిజన్మించు" క్రమము నందు బాప్తిస్మము నకు ముందు మారుమనస్సునందు శ్రమపడుట ద్వారా మనము క్రమశిక్షణను అంగీకరించితిమి.

3:1-6. ఎ. "అటువలె స్త్రీలు" వారి వివాహ నిబంధన ముగింపునందు "నేను చేస్తాను" అని వారు చెప్పునప్పుడు వారి భర్తల పట్ల విధేయతను అంగీకరించినారు. గ్రహీతల మనస్సులోనికి పేతురు తెచ్చిన పరిస్థితి, వారి వివాహసమయమందు భార్యా క్రైస్తవు రాలు, భర్త క్రైస్తవుడు కానటువంటి విషయము.

బి. స్త్రీ యొక్క బాహ్య సౌందర్యము, వివాహమునకు ముందు తన భర్తను ఆకర్షించు టకు ఒక పాత్రను పోషించవచ్చును; అయినప్పటికి, వారి అంతరంగ సౌందర్యము వారి పురుషులను క్రైస్తవ భర్తలు చేయుటకు ఉపయోగపడును. ఇది వారిరువురికి క్రైస్తవ గృహమును ఇస్తుంది.

3:7 ఎ. క్రైస్తవ భర్తలు: క్రీస్తు ప్రతి పురుషునికి శిరస్సు; కాబట్టి యేసు వారిమాదిరి.

బి. "మీ ప్రార్థనలకు ఆటంకము కలగకుండునట్లు," వివాహమునందు దేవుని చిత్తము నకు లోబడవలెను.

3:8-12. ఎ. సంఘసభ్యులందరూ వ్యక్తిగతముగా కీడునుండి తొలగి మేలుచేయుట ద్వారా ఇతర సభ్యులుకు స్పందించవలెను.

బి. "ప్రభువు కన్నులు నీతి మంతుల మీద ఉన్నవి." నీతి ప్రవర్తనకు సంబంధించినది. ఒక వ్యక్తియొక్క ఆత్మనందు వ్యక్తిత్వము మరియు శీలము యొక్క పరిశుద్ధత యొక్క ఫలితము నీతి ప్రవర్తన. ఇది అతని/ ఆమె అలవాటుగా మారుతుంది.

3:13-17. ఎ. సువార్తకునిగా సేవచేయుట: "ఎందుకుకాదు;" "నీకు హాని చేయువారెవరు?"

బి. "మీలో ఉన్న నిరీక్షణను గూర్చి సమాధానము చెప్పుడి," అయితే నీవు దానిని చేయు పద్ధతిలో శుద్ధ మనస్సాక్షి కలిగియుండవలెను, ముఖ్యముగా నీచ హృదయులైన ఎదురు వాదించువారిని ఎదుర్కొని నప్పుడు.

3:18-32. ఎ. సువార్త ఉత్సహామునకు యేసు మాదిరి చూపించినాడు.

బి. నీతిమంతులు అనీతిమంతులకు సేవచేస్తారు.

4:1-6. ఎ. క్రైస్తవులు, క్రైస్తవులుకాని తమ స్నేహితులతో అన్యోన్యముగా ఉండుట ఆత్మీయ ప్రాణాంతకం.

బి. యేసు అభ్యసించిన శ్రమలను గూర్చి దేవుని పిల్లలు అవే వైఖరులను ధరించుకొనక పోయినట్లయితే, మనము పాపముతో ముగింపునకు వచ్చినట్లు కాదు. క్రైస్తవులు పాపముతో ముగింపునకు రావలెను; లేనిచో, మనము మన "ముత్యములను పందుల ఎదుట వేయుదుము" (మత్తయి 7:6 చూడుము, 2 పేతురు 2:20-22).

4:7-11. ఎ. పరిపక్వత చెందిన క్రైస్తవులు, ఆదామునందు, జీవించుచున్న జీవితము ప్రతిరోజు చివరి దినముగా జీవించినట్లయితే, ఈ దీర్ఘ మిశ్రమ ఆలోచన భాగములో భవిష్యద్ దృశ్యం తగినట్లుగా ఉంటుంది.

బి. వారు "విశ్వాసముతో దేవుని కృపను దాని వివిధ రూపములలో నిర్వహించు చున్నారు." ఈ ఆలోచన చివరిలో ఉన్న "ఆమెన్" అను మాటను దయచేసి గమనించండి. సంఘము "సంపూర్ణముగా ఆలోచిం చునట్లు" అతడు కోరుకొనిన మిశ్రమ ఆలోచనల యొక్క ఈ భాగము ముగింపునకు వచ్చినట్లు అది సూచిస్తు న్నది. అతడీ పత్రికలు ఎందుకు వ్రాసినాడో మనస్సునందుంచుకొనుటకు, దయచేసి మొదటి పాఠమును పునఃపఠనము గావించండి.

**1 పేతురు 4:12-19.** "ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమను గూర్చి మీకేదో యొక వింత సంభవించునట్లు ఆశ్చర్యపడ కుడి." 1 పేతురు 1:6-9లో "అమూల్యమైన మీ విశ్వాసము శోధనలచేత పరీక్షకు నిలిచినదై" అను అంశమునకు పేతురు గ్రహీతల శ్రద్ధను వెనుకకు తిప్పాడు. ఈ లేఖన భాగము, క్రైస్తవుని మనస్సులో, హృదయ ములో, మనస్సాక్షిలో జరుగుచున్న పోరాటములను గూర్చి మాట్లాడుచున్నది.

"ఎ" అని గుర్తించబడిన విషయము క్రింద ఈ లేఖనభాగము ముందుపోతున్న ఒక పరిస్థితి నందు మనమున్నామనుకొందాము. నీతి జరిగిస్తున్నందుకు మనము నిందింపబడి, భౌతికముగా బాధను అనుభవిస్తున్నాము. ఇది శోధన నాణెమునకు ఒక ప్రక్క, అయితే అది లోపల మనమను భవిస్తున్న బాధకు సంబంధములేనిది. లోపలి పోరాటము ఎదురించుటను గూర్చి లేక లోబడుటను గూర్చినదైయుంటుంది. అయితే, క్రైస్తవులు చెడును ఎదిరిస్తారు, కాని మన వాడుక పోరాటాలలో మన ప్రభువు లోబడుమని మనలను అడుగుతాడు.

ఈ చర్చలో, వారి మీద అధికారులుగా ఉన్న వ్యక్తి లేదా వ్యక్తులకు సంబంధించి గ్రహీతలు బాధను ఎలా భరించవలెనో చెప్పాడు. మనము న్యాయవర్తనులకు అన్యాయ స్తులకు కూడ లోబడతాము, దానిని బట్టి దేవుడు మహిమ పరచబడతాడు. మన లోబడు వైఖరిని బట్టి దేవుడు సంతోషిస్తాడు. ఈ విశ్వాస పరీక్ష అభ్యాసము యొక్క విలువమన లోబడు వైఖరి. ఈ వైఖరి మనలో బలపడుతుండగా, ఇతరులతో దాని ప్రతి స్పందనలో అది సాధారణమైపోతుంది. మనము కుటుంబములోను, సంఘము లోను మన కుటుంబ సభ్యులకు మరి ఎక్కువ విధేయులముగా ఉంటాము. మనలో మనమెదుర్కొను పోరాటములు మన చిత్తమునకు మరియు దేవుని చిత్తమునకు మధ్య ఉండునవి. యేసు "ఆదామునందు" తన జీవిత కాలములో తండ్రి చిత్తమునకు విధేయుడైనట్లు, మన చిత్తమును దేవునికి లోబరచుటకు మనము నేర్చుకొనవలెను.

ఇతరుల అన్యాయ ప్రవర్తనను బట్టి బాధననుభవించు మానవ సమస్య పురాతన మైనది. ఈ లేఖన భాగము దానితో వ్యవహరిస్తుంది. "క్రైస్తవులుగా శ్రమ పొందుట"తో వ...16. పేతురు పనిచేస్తున్నాడు. లోకములోని ప్రజలు, అతడు/ ఆమె మానవ గర్వంతో సాధారణముగా తిరిగి పోరాడుతారు" లేక వారికే బాధ కలిగించినప్పటికి "విడిచి పెట్టేస్తారు." క్రైస్తవుని యుద్ధము, దేవుని చిత్తమునందలి అతడు/ ఆమె విశ్వాసము మరియు దేవుని పిల్లలుగా వారి వ్యక్తిగత స్వేచ్ఛ మధ్య ఉంటుంది. 1 పేతురు 1:7; 2:15, 16 చూడము. యేసు ఈ విధమైన పోరాటము పోరాడుట వలన విజయ మొందాడు. అదే పోరాటము పోరాడుటకు మనము విడుదల చేయ బడినాము (లూకా 22:39-44). 1 పేతురు 4:19లో విజయమొందు వైఖరి యొక్క యోగ్యమైన విశ్వాసము కనుగొనబడుతుంది. మనము కేవలము మనలను మనము దేవునికి అప్పగించు కొంటాము. ఆయన కుమ్మరి, మనము మంటి (రోమా 9:21). సృజనాత్మకత కలిగిన కుమ్మరి సొగసైన, ఉపయోగకరమైన కుండలు చేస్తాడు. విజయవంతమైన విశ్వాస పరీక్ష యొక్క ఫలితము ఓర్పుఎలా అవుతుందో యాకోబు బోధించినాడు. అభివృద్ధి చెందు అభ్యాసములన్నిటిలో ముఖ్య కారకము ఓర్పు.

**5:1-4.** పేతురు ఇప్పుడు గ్రహీతల యొక్క ఆసక్తిని సంఘములోని వ్యక్తుల వైపునకు త్రిప్పాడు. అపొ. కార్య. 14:23; ఫిలిప్పీ. 1:1; 1 తిమోతి 3:7; తీతు. 1:5-9). పేతురు ఈ పత్రిక వ్రాసే సమయమందు ఒక పై విచారణకర్తగా సేవ చేస్తున్నాడు. అతడు స్థానిక సంఘములో సేవ చేసియున్నాడు. అదే సమయ ములో, అపొస్తలుడుగా విస్తృత్త పరిధిలో సేవచేసి యున్నాడు; అయినప్పటికి, **రెండు కార్యాలయములలో** అతడు బోధకుడు, అధ్యాపకుడుగా కూడ **పనిచేసి యున్నాడు**.

**5:5-7.** "చిన్నలారా....మీరందరు ఎదుట వాని యెడల దీన మనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలకరించుకొనుడి.... దేవుడు తగినసమయమందు మిమ్ములను హెచ్చించును."

**5:8, 9.** "అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు," "విశ్వాసమందు స్థిరులై వానిని ఎదిరించుడి."

**5:10, 11.** "కొంచెము కాలము మీరు శ్రమపడిన పిమ్మట" ఆదాము హవ్వలు నిబంధన మీరక ముందు ఏదెను తోటలో మానవజాతి అనుభవించిన మానసిక వాతావరణమును పునరుద్ధరించుటకు, విశ్వాసులైన క్రైస్తవులకు దేవుడు "క్రీస్తునందు" కృపను అనుగ్రహిస్తాడు. ఆ వాతావరణము ఆరోగ్యకరమైనది ఎందు కంటె, అక్కడ మరణ భయము లేదు, పాప దోషము లేదు, అక్కడ నివసించు వారితో దేవుని సహవాసము ఉన్నది. యేసు దేవుని చిత్తమునకు విధేయు డగుట వలన, లోకములో పరిపక్వత చెందిన ప్రజల వాతావరణమైన పాప మరణముల నుండి క్రైస్తవులు విడిపింపబడినారు. అయినప్పటికి, మన ప్రస్తుత శరీరములలో, ఈ భూమిమీద, మనము మంచి చెడుల చైతన్యము కలిగి యున్నాము. "ఆదామునందు, క్రీస్తునందు" మన పోరాటము, చెడుపై మంచిని ఎన్ను కొనుట (1 పేతురు 3:10-12; రోమా 12:9, 21; 3 యోహాను 11). మనము కొంచెము కాలము శ్రమపడి చెడును జయించిన తరువాత దేవుడు మనకు "క్రొత్త ఆకాశమును, క్రొత్త భూమిని నీతిమంతుల నివాస మును" 2 పేతురు 3:13 ఇస్తాడు. మరొక ఆమేన్‌తో పేతురు తన మొదటి పత్రిక విషయమును ముగించినాడు.

**ముగింపు: 1 పేతురు 5:12-14.** "ప్రేమగల ముద్దుతో ఒకనికి ఒకడు వందనములు చేయుడి." philemati అను గ్రీకు మాట నుండి ముద్దు అను మాట తర్జుమా చేయ బడినది. అది శు భములు చెప్పుటకు లేక వీడ్కోలు పలుకుటకు వాడబడినది. రోమా 16:16; 1 కొరింథీ. 16:20; 2 కొరింథీ. 13:12; 1 థెస్స. 5:26.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. పత్రికల ద్వారా ఆలోచన నుండి ఆలోచనకు మనము కదులుచుండగా, మన మనస్సులలో తాజాగా, పత్రికలు వ్రాయుటకు పేతురు ఉద్దేశము అతి ప్రాముఖ్యమైనదిగా ఎందుకు కలిగియుండవలెను? గ్రహీతలకు ఇంతకుముందే తెలిసిన వాటిని గూర్చి వారికి ఏమి చేయుటకు పేతురు పత్రికల సంగ్రహము ఉన్నది?

2. అబద్ధ బోధకులు, నాస్తికులు పైబడుటను గూర్చి సంఘము సిద్ధపడి యుండ వలెనని తన చర్చా పరిధిలో సంఘమును హెచ్చరించుటకు; పేతురు, క్రైస్తవుల నూతనజన్మకు మరియు వారి స్వాస్థ్యమును తెలియపరచినాడు. దేవుని ప్రజల కొరకు ఆయన పరిచయం చేసిన నిత్యజీవములోవలెనైన జీవము అతని ఆలోచనా క్షేత్రపరిధి అయినది. ప్రస్తుత క్రైస్తవుల జీవితములపై నూతన జన్మ మరియు స్వాస్థ్యము యొక్క ప్రభావమును క్లుప్తముగా వివరించుము. మన స్వాస్థ్యముపై మన ఉన్నత సహజావసరతల తృప్తి ఎలా ఆధారపడియున్నది?

3. క్రైస్తవుల శ్రమలు మన విశ్వాసముపై ఎలా ప్రభావము చూపుతాయి? మన ఆత్మల రక్షణతో మన విశ్వాసపు గురి ఎలా పర్యాయమవుతుంది? ఈ రెండు ప్రశ్నలకు నీ సమాధానము "నీ రక్షణలో ఎదుగుటకు" ఎలా సంబంధించి ఉంటుంది?

4. సృష్టికి ముందు క్రైస్తవుల కొరకు దేవుని చిత్తము యొక్క గుర్తింపు ఏమిటి? దైవమానవ లక్షణములలోనికి ఈ చిత్తము ఎలా తగి ఉంటుంది? సృష్టికి ముందు దేవుని మనస్సులో ఉన్న దానిని యేసు ఎలా ప్రభావితము చేసియున్నాడు?

5. 1 పేతురు 2:1లో మాత్రమే గ్రహీతలను గూర్చి పేతురు వాడిన వ్యతిరేక పదజాలము తెలియజేయబడినది. దయచేసి ఈ బలహీన శీలపు స్వభావమును గమనించుము. "ఒకని యెడల ఒకడు మిక్కటమైన ప్రేమగలవారై యుండుడి" అని చెప్పిన తరువాత ఈ హెచ్చరికను జొప్పించుటకు పేతురును ఏమి కదిలించినది?

6. 1 పేతురు 2:13 నుండి 4:11 వరకు ఉన్న చర్చాంశము లోబడియుండుడి. ఈ అంశములను గూర్చి తరువాత పాఠములలో మనము వివరముగా చదువుదము. దయచేసి పేతురు ఏర్పరచిన వివిధ దృశ్యముల జాబితా వ్రాయుము. నీ దృశ్యమును చక్కగా వివరించువాటి జాబితా వ్రాయుము. "ప్రభువు నిమిత్తమై లోబడియుండుడి" అను వాక్యము క్రైస్తవులు సరియైనది చేసినప్పటికిని ఎల్లప్పుడు ఎందుకు లోబడియుండవలెనో ఎలా వివరిస్తుంది?

7. "మనము అడ్డుకొనువారమైన నష్టపోదుము," అను దృశ్యమును వివరించుము. "మనము అడ్డుకొనకపోయిన నష్టపోదుము," అను పరిస్థితిని వివరించుము. "దేవునికి మనలను మనము లోబరచుకొందుము" అను వైఖరి శ్రమవలన కలుగు బాధను సంతోషమునకు మారుస్తుంది. ఈ వైఖరిని ఎలా అంగీకరిస్తాము?

8. "క్రీస్తునందు" మానసిక/ఆత్మీయ పరిస్థితి, దేవుడు ఆదాము, హవ్వలకు ఇచ్చిన నిబంధనను వారు మీరక మునుపు, ఏదెను తోటలో ఉన్న వైఖరిని పోలినదని ఎలా వివరిస్తావు?